# సాహితీస్రవంతి

కథానిక

## క్యూ

సహూ రామన్ సంచి చేతబట్టుకొని వీధిలో కొచ్చేసరికి యింకా బాగా చీక గానేవుంది. ఆకాశంలో అక్కడక్కడా ఒకటీ అరా నక్షత్రాలు మిణుకు మిణుకుమంటూనే వున్నవి. మందిరంలో యి-శా మంటూనాదు ప్రారంభం కాలేదు. మసీదుల్లో ముల్లాసాహెబ్ భక్తుల్ని దైవప్రార్థనకు రండిరండి 'అజా' మొదలు పెట్టలేదు.

చలి ఎముకల్ని కొరికేస్తున్నది. ఎక్కడో బాగా వడగడవాన పడ్డట్టుంది చలిగాలి మమ్మరంగా వీస్తూ వుంది ఆ గాలి సోకిన శరీరం అంగాంగాలన్నీ మొద్దుబారి పోతున్నాయి. ఆ మాటకొస్తే ఆ గాలి కిరక్తమే గడ్డకట్టి పోతున్నట్లుంది. అయినా సహూ ఆ వాతావరణపు నీరత్వాన్నేమీ లెక్కచేయ లేదు. చినుగులు పట్టి వీరికలు, వారికలుగా వున్న పాతకంబళి ఒకటి యిసుగుపెట్టుకొని వీధిలోకొచ్చేసాడు. హుషారుగా పెద్దపెద్దఅంగ లేస్తూ ముందుకు సాగాడు, అతనిలోజు అంత హుషారుగా ఉన్నాడంటే కారణం ఒక్కటే, కానారోజు అందరికంటే ముందుగా ధాన్యం దుకాణాన్ని చేరుకుంటాడు. పోయినవారం జరిగినట్లు పెద్ద క్యూలో నిల్చి భోషంచీతో కాళ్ళీడ్చుకుంటూ యింటికి తిరిగిరానవసరం వుండదు. తన యింటావిడ ఆకలితో అలమటిస్తూ వుండిపోవాల్సిన అగత్యం వుండదు. పిల్లిబిడ్డలా వస్తుందిపోవాల్సిన పనిలేదు. ఈ రోజు ఆ దరికంటే ముందుగానే తన రేషన్ తీసుకొస్తాడు. సహూ క్రితం రాత్రికూడా ఏమీ తినలేదు. రాత్రంతా జాగారమే చేశాడు. కాని యివ్వాళ అలా జరగదు, జరక్కూడదు. ఈ మధ్యరాత్రి తనవల్ల వ్రతాన్నంలో యీదు లారుతూ సహూ దుఃఖం దగరకు చేరాడు. అప్పటికే అక్కడ పెద్దక్యూ-తన లాగే పుట్టెడు చీకటి వెత్త నేనుకొనివచ్చి, గిద్దెడు గింజలకోసం పడిగాపులు పడివున్న జనం వరుస ప్రత్యక్ష మయ్యేసరికి అతని పంచప్రాణాలు నిలువనా లేదు బోయినంత పనైంది. సుందర స్వప్నం కరిగిపోయినట్లయింది...అ ఆ క్యూ ని చూస్తుంటే. ఆ జనాన్ని చూస్తుంటే వాళ్ళంతా తనను గేలిచేస్తున్నట్లనిపించింది అతనికి.

"అయ్యా క్యూలోకి దయచేయండి...తమ తరవాత చెబుకుంట" ముగురు నలుగురూ ఒకే పొరి గట్టిదారు. పిత్తరపోయి ఎడంగా నిల్చొని ఆ క్యూను చూస్తున్న సహూని.

ఆ స్వాగతానికి మరింగాగా పక్కనచేర్చిన సహూ క్యూ చివరవెళ్ళి నిలబడ్డాడు.

"అబ్బా! ఎముక కొరికేస్తోందిచలి" ముందు వరుసలోవున్న వృద్ధుడొకడు గట్టిగా వీడీ తమ్ము లాగుతూ అన్నాడు.

"చలేమిటి అక్కా! మంచుపర్వం కురుస్తూంటే" సహూ చినుగుల కంబళిని తలకూ చెవులకూ గట్టిగా చుట్టుకుంటూ జవాబిచ్చాడు.

ఇంతలోకే సాహెబుగా రొకాయన తీసిగా సహూని సమీపించాడు. మధ్యవయస్సులోవున్న ఆయన పొడుగుపాటి గెడ్డాం పెంచుకున్నాడు తలకి తెల్లటి పాగావుంది. కొత్త కంబళి ఒకటి కప్పుకొన్నాడు ఆ జనం వరుస చూచేసరికి ఆయన నిలువునా నీరైపోయి "హాయ్‌అలా" అంటూ ఒకగావుకేక వేశాడు

పక్కనేవున్న పోకిల్లా ఒకడు వ్యంగ్యం విసిరాడు "హాయ్‌గల్లా (దాన్యం)"

వరుసలోవున్న వాళ్లంతా కిలకిలా నవ్వేశారు. నిరాశా నిస్పృహలు అలుముకున్న ఆ హృదయాలలో ఒక అనంత తరంగంలేచి చిరునవ్వులుగా మారిపోయింది. కొత్త హృదయం కలవాళ్ళు దాన్నే అట్టహాసంగా మార్చేశారు. ఆ సమకలతో వాతావరణానికి జీవంతచ్చింది. రకరకాల నవ్వులు కిలారింపులు తిన్నతిన్న స్వరాలు. వాదతోకూడిన స్వరాలు క్రమేపీ ఆ క్యూలాగే పెరిగి పోతున్నాయి ఆ క్యూరోజే ఇ కో క్యూ పుట్టింది.

కొ స్తంతఎదుంగాఅడవాళ్ళుమరోవాడుతీరాడు

నూర్యోదయమైంది లేయండ వచ్చింది, చలి కొత్త సర్దుమణిగింది. ప్రపంచం నిద్రమేల్కొన్నట్లుగా ది రేషన్ కొట్టుముందు దృశ్యం మారింది. ఇప్పుడక్కడ అంతా పెద్ద గల్లంతులా ఒక సంతలావుంది.

అడగొంతుకుడు...నిచ్చుకల కిరకిచులాడు తున్నట్లు యువతుల గుసగుసలు...

ఏవేళాళ్ళ కేరింతలు ..మధ్య మధ్య వాళ్ళ కోకాలు ముసలి దగుడు...అతి బలహీనంగా. వాళ్ళమధ్యనే యువకులు...

వందల సంఖ్యలో పురుషులు వందలాది స్త్రీలు...బలహీనులు .బలిష్ఠులు వీరాలిక్కి ముసలా ముతకా అ తా ఒకే వరస...

హిందువులు - నిక్కులు ముసల్మానులు క్రైస్తవులు, నానాజాతి మిశ్రమం ... అంతా ఒకే వరుసలో నిల్చున్నారు.

అన్నార్థ భారతావని కథను అంతా ముక్త కంఠంతో గానం చేస్తున్నట్లుంది...

"ఆ క్రాపింగాయ్ ఫ్ లైన్లోకి రమ్మన మయ్యా!"

"లైన్లో నిలబడితే అయినకు నామోషీ కాదూ?"

"వాళ్ళ అమ్మ నిలబడొచ్చు?

"వాళ్ళాడ నిలబడలేదూ?"

"రావయ్యా రా! దిక్కుడా చూస్తానే... మాతోబాటే నీవూ"

"హరి భగవంతుడా?"

"ఏం గవర్నెంటుండి!"

"పెనకటికి ఆ తెల్లవాడే నయం."

"ఇక్కుమూసుకు పోయాయా? నా కాలు తొక్కేస్తున్నావ్!"

ఇంతకూ ఆ పొహాకాదు ఎప్పుడువస్తాడో కదా?

"వస్తూనే వుండొచ్చు. టైమైంది. మన తెరిచాడు, ప్రభుత్వ దొకడుకాణం. తిండిగింజల కొట్టు.

సువార్త విని. క్యూలో తొక్కిడి ఎక్కువ యింది అంతాసర్దుకొని నిలబడుతున్నారు ఒకాయన దుంకలోవున్న సంచీజాగ్రత్తగాఅదిమిపట్టు కున్నాడు ఇంకొకాయన జేబులోవున్న డబ్బు తడిమి చూచుకున్నాడు ఒకడు రేషన్ కార్డు గు దెలకు అదివి పట్టుకుంటే ఇంకొకడు పాగా సర్దుకున్నాడు కొందరుచెప్పులు. కొందరుటోపీలు సరిచేసు కుటున్నారు. ఒకామె నెత్తిమీద కొంగు సవరించుకుంది. ఇంకొకామె తొలిగిన బురఖా సరిచేసుకుంది. అయితేనేం ఒక్క దెబ్బతో అంతా సపా.....తొక్కిసలాట తోపులాట .... .. తొడతొక్కిడి. ఒకాయన పాగా ఎగిరిపోయింది. ఇంకొకాయన రేషన్ కార్డు చివిగిపోయింది ఒకామె బురఖా జారి పోతే యింకొకామె తలకొంగు తొలిగిపోయింది. చొక్కాలు చిరిగిన వాళ్ళు. చీరెలు సరిగ కుచ్చిళ్ళు జారుతున్నవాళ్ళు .పేలికలు పేలిక లైన పైజామాలు.

భారత దేశాన్ని వివస్త్రను చేసి దాని నగ్న రూపం చూపిస్తూందా "క్యూ" ఖుదా రా భారత సభ్యతను అన్నార్థ దేశంలోని ఖుదార్థ ప్రజల. వాళ్ళ హృదయాలలోంచి వినవచ్చే అర్థధ్వనుల హృదయ విదారకమైన దృశ్యాలను చూపిస్తుందా క్యూ.

స్వేచ్ఛాభారతం యొక్క పదిహేడేళ్ల ప్రగతిని నేటిలో కనిపిస్తున్న, రేపటి చిత్రాన్ని ఆ క్యూ ప్రదర్శిస్తుంది. క్యూ. విగరగా గొంతెత్తి ఎదుస్తూ దీ నాయకులారా. రండి మీకు గర్వకారణమైన మన భారతదేశం నిజ స్వరూపాన్ని చూడండి."

ఆ గల్లంతులోనే క్యూ సహూను బైటికి విసిరేసింది

అతని చొక్కా చినిగిపోయింది. పై జాకూ ఒకవైపు పేలికలు పేలికలై వేర్వేరుతోంది. రేషన్ కార్డు .. క్యూలో నిలుచున్న జన సమూహం కాళ్ళకింద నలిగి తుంపుడుతుంపులై పోయింది. తన చిన్నచిన్న పిల్లలు ముఖ్యంగా సహూయే అలా ఆ పాదాలకింద నలిగిపోయి నట్లు. వాళ్ళ అళ్ళల. ఉజ్వలమైన గ్రామీణ, హస్తాల దూళిలో భారతదేశపు బంగారుపంటలు కాండపమాడుతున్న చోటికి ఎగిరిపోతున్నట్లు అనిపించింది అతనికి.

కథానిక

## ఇదీవరస...

మహమ్మద్ ఇస్మాయిల్

"ఏజుబుట్ట!"

"రంగయ్యేనా!"

"అవును పాలా"

"ఇంత రాత్రిపుడు ఇంకేవరు వస్తారులే!"

"రంగయ్యగారు వచ్చారు పాలా!"

"రండి! రండి! రంగయ్యగారు! కూచోండి... ఒరేయ్... బోయ్... మువ్వెళ్ళి దక్రశేరు తేరా!"

"వెళ్తున్నా పాలా"

"ఊఁ ఏమిటి విశేషాలు రంగయ్యగారూ"

"ఏం లేవు ..ఎవరూ లేరా లోపల"

"ఎవరో ఏడ్చాడు లెండి ... ఉండండి, నీతను ఎలుస్తా...నీతా...నీతా..."

"ఆఁ !"

"వెళ్లవుగాని ఇటురా ... రంగయ్యగారు వచ్చారు... అన్నట్లు మీరు స్టేషన్ కు చేరవస్తున్నారా రంగయ్యగారూ!"

"ఊఁ"

నీత వస్తూంది . . మాట్లాడండి కొంచెం సేపు ... ఉండండి రంగయ్యగారూ...మళ్ళీ వచ్చేస్తా."

"ఏం రంగయ్యగారూ? మత్తులో ఉన్నట్టు న్నారు. చుక్కవేసి దేమిటి?"

"హె!"

"అబ్బ! భలే మన్నగా ఉండండి మీ గడ్డం!"

"ఊఁ!"

"కంపెనీ కొచ్చిన కొత్తపిల్ల రొమ్ములా మన్నగా ఉంది!"

'కొత్తపిల్లొచ్చిందా!...మీ ప్రొపైటర్ చెప్పనే లేదే!"

"చెప్తారులెండి. అబ్బ! నిజంగా భలే మన్నగా ఉందండి మీ గడ్డం...గడ్డం చేయించి అతనికి డబ్బులిస్తారా రంగయ్యగారూ?"

"షటప్."

"అరెరె! అంతకోపమె దుకండి!..."

"అబ్బ! అట్లా గట్టిగా ముద్దు పెట్టకు... నువ్వూ తాగావా?... కంపు!"

"తాగకపోతే ఇక్కడి బ్రతుకులు భాగ్ అని మీకు తెలుసుగా... అయినా మీకంపే ఎక్కువేం తాగలేదు."

"హూఁ!?"

"మీరు తాగినా, తూగినా మిమ్మల్నేం చేయడుగా మీ ఎఱ్ఱబుట్టవాళ్ళు .. ఎటు తిరిగి ఏం చేసినా మాకే దావు."

'నోయ్యు...యి"

"కోపమెందుక డీరం...గయ్యగా...రూ! నర్దాగా అన్నాను... ముద్దేనా?'

అన్నట్లు మీ కంపెనీ అమ్మాయిలంతా ఎక్కడ ఉద్చారు?"

"బుకైక్ దస్తున్నారు. బయట, ఎక్కడో"

"మరి నువ్వూ..."

"నేనూ... ఇక్కడే"

"వాడెవరు?"

"కాలేజీ పరుకు...పోనిండి."

"నో! నో! వాణ్ణి లాక్కురా...ఏయ్... మిస్టర్...ఇటా!"

"పోవిద్దురూ! కొత్తవాడు ... తియ్యటి ముద్దిస్తాగా...ఏదీ..."

ఊఁ. .అరె"

"మీరు భలే అందమైన దొపే వేస్తారండీ. ఎంత ముద్దుగా ఉంటా-దో అది మీలాగా!"

"నోయ్యు...అరె ..నాదికాదు ... నీకు అట లెక్కువయ్యాయి...నన్నేరా వెండుకు?"

"అరెరె! తూలుతున్నారు. పడబాకు!"

"సరను."

"భలేవారే ... తూలుతూనాడా అడదాన్ని వాటేసుకోవడం బాగా వచ్చు మీకు!"

"వాణ్ణి పిలుగు!"

"మీ పట్టుమీదే...మీరే పిలవండి ఆ గది దగర నిలబడి."

"ఏయ్ మిస్టర్! నిన్నే ..బయటకురా"

"ఇట్రా! ఎదు కిట్లా భయపడతావ్? ... మాట్లాడవే!"

"ఏం లేదు"

"ఏంలేందే ఎదు కొచ్చా నిక్కడికి?"

"ఎందు కొస్తాదేమిటి రంగయ్యగారూ? మీరు రాలా?"

"నువ్ నోయ్యు నీతా... ....." వాట్ మిసర్ స్టేషన్‌కు వస్తావా?...తలవ దకు... మాట్లాడు."

'ఏవండీ మా రంగయ్యగారు అటాగే అంటారులెండి. ఆయన చాలా మంచిమనిషి ఏదీ ..మీ దగ్గర అబద్ధంచేసి ఇటు పడేయ ది!"

"వాలుగే ఉన్నాయి నా దగ్గర"

"సరే! అవే ఇచ్చివ్వండి..."

"నీకు రెండివ్వాలిగా?"

"ఊఁ!"

"ఆ రెండ్రూపాయలతో కలుపుకునే నాలు గున్నాయ్ నా దగరె...తతిమ్మా రెండూ ఆయన కివ్వనా?"

"మిసర్! నువు స్టేషన్‌కు పద!"

"భోసీంది రంగయ్యగారూ! ఎప్పటికప్పుడు పద్దుకోకపోతే ఎట్లా?"

"షటప్"

"ఏమండీ మీరు ఆ నాలుగు రూపాయ లిచ్చి గదిలోకి వెళ్ళండి."

నీతా! ఏమిటదీ?"

"ఇదిగో నాలుగు"

"ఊఁ! మీరు గదిలోకివెళ్లి ఉండండి. వస్తా"

"నీతా! ఏమిటీ అధికారం?"

"మీకు ముష్టి రెండ్రూపాయలిచ్చి పంపటం నాకు మాత్రం ఇష్ట మా రంగయ్యగారూ! మీరిట్లా పంపాయించే డబ్బులో రెండ్రూ పాయలు ఏమూలా! ఎక్కడి కక్కడ అందింది పుచ్చుకోవడంలో అందం ఉంది. అందులో మీ కెట్లాగూ నేర్పుందికదా, మరేదో సరిపెట్టు కోవాలి... ఆ కుర్రాడు లోపలి కెళ్ళాడు... ఏదీ మాంచి ముద్దిస్తాగా .. భలే మన్నగా ఉండండి మీ గెడ్డం...నిజం!"

"నోయ్యు,"

"నోడు మూస్తే సాలా కంపు రాదు... ఆ కంపు నా కిష్టంలాబు. సాలా తాగాలని తెలి కుండా ఉండటానికి మీరు నోయుమూసుకోవాలి గాని నాకా అవసరంలేదు."

"షటప్."

"సర్లెండి, రెండ్రూపాయలు జేబులోవేకా.. హుండీలో డబ్బులు మన్నుగానే ఉన్నాయే. మీ వంటుకొచ్చిన లాడ్జింగుల్లో మీకు మంచి పంపా దనే. అస్తి వంటుకున్నట్లే ఈ లాడ్జింగుల్లో డబ్బు సంపాయించటంకూడా. భలేఎంచుకుంటా రండీ మీరు!"

"నోయ్యు."

"ఎన్ని సార్లు నోయ్యయ్య మంటాడు? అరెరె ... కూలుతున్నారు ... కూచోండి... ఊఁ ... నా పడుసే దొరికిందా అధారం మీకు?"

"అ...వు...ను."

"మత్తుగా మీ మాట భలేగా ఉందండీ... దేవదాసులో నాగేశ్వర్ మాటలాగ!"

"సర్లే! మీ ప్రొపైటర్ ఇంకా రాలేదేం?'

"రాకపోతేయేం? నే నున్నాగా! ..... దబ్బిద్దాగా ..తర్వాతరండి... నే నొక్కణినే ఉంటామరి."

'ఊఁ! నే వెళ్తున్నా అంటే."

'మళ్ళీ వస్తారుగా.....ఓహో భలేవారే మీరు! ముద్దుకావాలని చెప్పరాదూ..... ఇస్తాగా...వెళ్తున్నానని అట్లా నిలబడ్డం ఎందుకు...ఏదీ . దాలా .అరె...అబ్బ .. అంత గట్టిగా గుండెల కదుముకుంటే ఊపి రాడక ఛస్తా."

"రోజూ దావటంలా?"

"అవును... అట్లా దచ్చే ఇట్లా బ్రతుకు తున్నా...నేననే ఏముంది ... మా లాంటి వాళ్ళంతా అంతే!"

"సరే...నేను వెళ్తున్నా."

"వెళ్ళండి. బాగా రాత్రయింది మరి... వస్తారుగా మళ్ళీ!"

"ఊఁ!"

"అరెరె! తూలుతున్నారు ... రిక్షాని పిలవనా?"

"వద్దు .నైకీయింది బయట."

"లైటుందా? సరిగా తొక్కగలరా? ఇంకేన్ని లాడ్జింగులకు వెళ్ళాలో మరి..."

"నోయ్యు."

"ఊఁ!'

'వె...ళ్తున్నా."

"వెళ్ళు దచ్చినోడా! ఎప్పుడూ ఇదేవరస"!

స్వీకారం

బాపు చిత్రకళా ప్రదర్శనము

ప్రత్యేక సంచిక వెల 50 పై.

ప్రతులకు : ప్రింట్స్ రిక్రియేషన్ క్లబ్బు గుంటూరు.

శ్రీ బాపు (సత్తిరాజు లక్ష్మీనారాయణ) వివిధ పత్రికలలోనూ పుస్తకాల పైటిల్ పేజీలకూ వ్రాసిన చిత్రాలను తిజ్మత్రంగా సూచించే ప్రత్యేక సంచిక ఇది. బాపు చిత్రకళ గురించి శ్రీ కొడవటిగంటి కుటుంబరావు, కరుణశ్రీ, శ్రీ పచ్చిపులుసు రామలింగంగారి రచనలున్నాయి

* * *

అసోసియేటెడ్ ఆర్వేదిక్ ఫార్మసీస్

సావనీర్ (1964-65)

ప్రతులకు నాగార్జున భవన్, బకింగ్‌హామ్‌పేట - విజయవాడ - 2

* * *

పిట్టకథలు

(నవ్వులు, పువ్వులు)

రచయిత: శ్రీ కె వి నాగయ్య

వెల: 75 న. పై.

ప్రతులకు: శ్రీ రేవతీ పబ్లిషర్సు రాజరాజేశ్వరీపేట, విజయవాడ.1

* * *

సంఘర్షణ (నవల)

రచయిత: హంసరాజ్ రహబర్

అనువాదం: మహాకవి పుట్టపర్తి

వెల: రు. 2.50

* * *

హక్కులూ - విధులూ

రచయిత:

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

వెల: రు 1.40

ప్రతులకు: శ్రీ రంగనాథ పబ్లికేషన్స్, కడప.

* * *

ఋతుచక్రం

రచయిత: శ్రీ సి నారాయణరెడ్డి

వెల: రు 2

ప్రతులకు: కొండా శంకరయ్య పబ్లిషర్ అండ్ బుక్ సెల్లర్సు, సికింద్రాబాద్ 3.

* * *

హృదయకుసుమాలు (నవల)

రచన: శ్రీ "హరికిషన్"

వెల: అయిదురూపాయలు

ప్రతులకు సుబ్బరాయ, పబ్లికేషన్స్ సత్యనారాయణ పురం: విజయవాడ 3

* * *

విజ్ఞానవిశేషాలు

రచయిత: శ్రీ సి.వి. రామన్

అనువాదం శ్రీ విస్సా అప్పారావు

వెల: రు 1.50

గంగు (నవల)

రచయిత: శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి.

వెల: అరు రూపాయలు. పై రెండు పుస్తకాలకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.4.

* * *

వైద్యశ్రీ

ప్రకాశచంద్రశతపథి రచనలు

తుంబుర్లు, భవనీలం, వయస్సూ, ధవళా, చక్రకందం, కృతజ్ఞతకు, తుంబవుదం, గుర్తొస్తా - చక్రికా.

వెల: ఒక్కొక్కటి 50 పైసలు

ప్రతులకు: వైద్యశ్రీ ప్రచురణలు గూడవల్లివారి వీధి, విజయవాడ-2.

## ఎగరెయ్యి స్వాతంత్ర్య జెండా

—సి. విజయలక్ష్మి

దేశ దేశాలను దోచుకొని
జాతి వలస వర్గ దోపిడీల ద్వారా కొల్లగొట్టి
యుద్ధాలూ ఆయుధాలూ కుట్రాకూహకాల ద్వారా అర్జించి
తెగబలిసి కంటికీ ఒంటికీ పట్టిన కావరం
ప్రళయదారుణ పిశాచ నృత్యం చేస్తోంది
ఈ తెలుపూ ఈ నలుపూ ఈ కావరం కలిసి రూపుదాల్చి.
నిట్ట నిటారుగా నిలబడున్నవా దెవరు?
వారు నీచత్వం కన్న నీచుడు
కుట్ర కన్న జూనీకన్నా హీనుడు
శ్వేతజాతి దురహంకారం నరనరాన
జీర్ణించుకపోయిన కటిక కుటిలుడు
అమెరికన్ సామ్రాజ్యవాద దుర్మదాంధత
అణువణువునా జీర్ణించుకపోయిన దుర్మార్గుడు
జీనస్ భక్తుని వేషంలోవున్న జూడాస్
గోంధ్రు కప్పలా నోరు తెరచుకొని
నర రక్తం త్రాగేందుకు వ్యాఘ్రంలా గాండ్రిస్తున్నాడు
ఆగడంచేస్తూ కాగడాలా మండుతున్నాడు
మాక్స్‌వెల్ టేలర్ నామధేయుడు. నాజీ హిట్లరు అమెరికన్ శిష్యుడు
భూమి భుక్తి చదువూ సంస్కృతి
పీడి అబ్బగాడి సొమ్ము మాత్రమేనని ప్రకటిస్తున్నాడు

దక్షిణ వియత్నాం ఆ బాలగోపాలాన్ని ఆహుతి జేస్తానని హుంకరిస్తున్నాడు
తరతరాలు దానిసలుగా జాబాలి తనయులుగా
కటికి దరిద్రులుగా అతి నికృష్టమైన బతుకు బరువును
కంచర గాడిదల్లా మోసిన మీపైన
అబ్రహాం లింకన్నీ నీగ్రో దాసిన విమోచనోద్యమాన్నీ
అమెరికన్ ప్రజాస్వామ్య వ్యవస్థా చరిత్ర నుండి తుడిచిపెట్టి
సిగ్గూ యెగ్గూ లేకుండా స్వేచ్ఛా మంత్రాన్ని జపించే
ప్రపంచ గుత్తపెట్టుబడిదార్ల భూతల స్వర్గం
పరమోత్కృష్ట ప్రజాస్వామ్యదేశం
సమస్త సాయుధ సంపత్తిలో విరుచుకు పడిందా?

నేటి అమెరికా వాషింగ్‌టన్ లింకన్‌ల దేశమా?
శేష మనుష్యుల్ని నరపశువుల్లాకాని అమ్మే దాసిన యజమానుల సొంతకోశమా!!
ముక్కు పచ్చలారని కన్నెల్ని నడిబజార్లలో చెరిచే నాగరికత
ప్రతి అయిదు నిమిషాలకీ వొక్క హత్యగావించే జాతి
పట్టపగలే దోపిడీలూ దొమ్మీలూ గావించే దారిదోపిడీగాండ్ర
"జూనైల్ డెలిన్‌క్వెన్సీ" రంగరించుకొన్న సంస్కృతి
అర్ధదిగంబర శరీరాలతో రాత్రింబగళ్ళూ
క్లబ్బుల్లో తాగి తందనాలు దొక్కే కాగుబోతుగాళ్ళు
మీరు హత్యలకీ అనాగరికతకీ
మారు పేరుగా మారారని కాదుకూతలు కూస్తోన్నారా?
కొంపాగోడూ లేక కూడూ నీళ్ళులేక
మానాన్ని సైతం దాచుకోడానికి నోచుకోక
పెంటలోని పురుగుల్లా దీపంలో శలభాల్లా
అమెరికనుల మదోన్మత్త అధికారం బూట్లక్రింద
అనుక్షణం అణగారే వియత్నాం ప్రజలారా!
ఆపేదవ అర్ధకలి ఆనవిత్యం వెంటాడగ
అమానుషంగా దోచుకోబడి నగ్నంగా హింసింప బడుతోన్న
అశేష శ్రామికవర్గ వీరులారా నా సహోదరులారా
ఐసుంబా పాల్‌రాబ్సన్ జోలిమిన్ శిష్యులారా.

మీ గాదలు మీ బాదలు మీ బతుకులు నేనెరుగుదు
పత్రికల్లో చదివానయ్యా నేను జ్వలిస్తోన్న కళ్ళతో
నరరూప రాక్షసులు కత్తులతో మీ పొత్తికడుపుల్ని చీల్చుతోంటే
ఫోటోల్లో చూచానయ్యా మండుతూన్న వొళ్ళతో
నా గుండెర క్తమూ కన్నీరూ కలిపిన కొత్త సిరాతో
మీ పరమ నికృష్ట బాధల కన్నీటిగాథ రాస్తున్నా
మానవ స్వాతంత్ర్య చరిత్రలో మాయని మచ్చగా మారిన
పైశాచిక దౌర్జన్యకాండని ప్రస్తావిస్తున్నా.

పోలీసు కుక్కల్ని పునిగొలిపి
శేళ్ళనీ కోళ్ళనీ వేటాడినట్లు వేటాడు తోన్నారా?
అమెరికను సామ్రాజ్యవాదుల తెగబలిసిన దీర్ఘ కాయాల్లాంటి మోర్టారులతో
మీ కొంపాగోడును దగ్ధపటలం గావిస్తోన్నారా?
జైళ్ళలోకుక్కి ఉక్కు బూట్లతో తొక్కుతున్నారా?
వెంటాడి వేటాడి కొట్టి తిట్టి తన్నీ తగిలేస్తోన్నారా?
అమెరికన్ సామ్రాజ్యవాద కిరాతకులు కోట్లడాలర్లు కుమ్మరించినా
అనంతకోటి మారణాయుధాల్ని వొక్కుమ్మడిగా దిమ్మరించినా
ఏరోప్లేన్లు, టేలర్ ప్లాన్లు,
అమెరికన్ కణంధుల మోచేతి గంజినీళ్ళు తాగి బూట్లు తుడిచే
ప్రపంచ పరివ్యాప్తంగావున్న సైగాన్లు
దిష్టిదొమ్మల్లా నేల కూలిపోతాయని
ప్రజ గెలుస్తుందని ఇల నిజం నిలుస్తుందని
ప్రపంచ పీడిత జాతులకి మీ విముక్త సమరం వేనోళ్ళ రుజువు చేస్తో.

యుగయుగాల దాస్యంలో భగభగమని మండినట్టి
మీ తాతల మీ తండ్రుల మీ తమ్ముల జీవితాలు
మీ అమ్మల అమ్మమ్మల మీ అలుల జీవితాలు
ఉగ్రంతో ఉరకలెత్తి నేటిరూపు దాల్చాయా?
రాబందులు కణంధులూ రక్తం పీల్చుక తాగగ
మీ తాతలు మీ తండ్రులు నిర్మించిన పసిడి భూమిని
పందికొక్కు మూకలన్ని పంచుక పడి తింటోంటే
డాలర్ విషకోరల్లో ధనస్వామ్య కీలల్లో
పడి నలిగిన ప్రవహించిన వేడి రుధిర ధారలన్ని
మీ రూపం ఈ రూపం మీ రూపం ఎత్తినవా?
వియత్‌కాంగ్ గెరిల్లాల్ని తుపాకులతో కాల్చినా
కత్తులతో కతార్లతో పొత్తికడుపు చీల్చినా
మీ స్వేచ్ఛాకాంక్ష నేటి పీడిత జాతికి మకుటం
మీ స్వేచ్ఛావాంఛ నేటి శ్రామికవర్గ కిరీటం
డాలర్ నరపశువులు ధనికవర్గ రాక్షసులు
పేనల తరలించినా విమానాల నురికించినా
ముక్తికొరకు భుక్తికొరకు మీరు సల్పు మహోన్నత పోరాటం
విశ్వ ప్రజా సాహితిలో రాస్తాను రాస్తాను
రక్తంతో కన్నీటితో రుధిరంతో రాస్తాను
విశ్వపు నలుదిక్కులన్ని ప్రతిధ్వనించే పగిది
వీరుల్లా విజయుల్లా విప్లవ శంఖారావం
పూరించుడి నినదించుడి
మరణిస్తే స్మశాన భూగర్భపు స్వర్గం
జీవిస్తే వర్గరహిత సంఘ స్వర్గం
మిమ్మల్ని తుడిచివేయడానికి సిద్ధవడ్డ యుద్ధోన్మాదులు
ముడిచివేత కార్యక్రమంలో నిమగ్నమై వున్నారు
సమస్త జాతీయ విముక్తి ఉద్యమాల్ని రక్తపు టేర్ల లో ముంచెత్తుతున్న
మానవ స్వాతంత్ర్య శత్రువుల్ని నిర్దాక్షిణ్యంగా తరిగివేయండి
అధునిక జాతీయ విముక్తి మహాప్రస్థాన యాత్రలో

అపూర్వ చరిత్రను సృష్టించిన దీన్-బీన్-పూని
మరపించే బీన్ హోవాల్ని వేలాదిగా సృష్టించండి
ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికాల్లో సాగుతోన్న
భీషణ సమరాలకి కాంతిని ప్రసరింపజేయండి
అమెరికన్ సామ్రాజ్యవాదుల గులాం సైగాన్ ప్రభుత్వాన్ని కూలదోయండి
రెండు ముక్కలుగా చీల్చబడ్డ మీపవిత్ర మాతృభూమిని ఏకీకృతం చేయండి
రక్తాన్ని చిందించి నెత్తురిన్ధారించి
అడుగడుగునా రుధిర వారల్ని పోయండి
జాతి స్వాతంత్ర్యాన్ని రక్షించి తీరండి
భూమికై భుక్తికై పరదాస్య ముక్తికై
ప్రతి రక్త బిందువులో ప్రళయాగ్ని సృష్టించి
వీరులూ రీరులూ విక్రమోన్నతులూ
యువకులూ యువతులూ గర్భిణీ స్త్రీలూ
ఈపెకో కర్రతో బల్లెంపుచేత్తో
జాతిమత భేదాల అడ్డుగోడలన్ని
నిలువంట పెకలించి నిర్చిపోరాడండి
ఒక అంగుళం భూమి చేజారిపోయినా
అడుగడుగునా పోరి హతమార్చి తీరండి
బొందెలో జీవమ్ము వున్నంత వరకూ
శాత్రవుల గుండెల్ని చీల్చి చెండాడండి

ఎగరెయ్యి స్వాతంత్ర్య జెండా - ఆ పిడవ
తరిగెయ్యి శాత్రవుల గుండె
కట్టుమోయ్ వీర కంకణము - ఆపిడవ
పట్టుకో తెగినట్టి శత్రు శిరము.

## గ్రంథసమీక్ష

### రంగభూమి

(నవల)

రచన: శ్రీ ప్రేమచంద్

అనువాదం:

శ్రీ సుంకర, శ్రీ అబూరి, శ్రీ కొమాది.

వెల: రు. 13-50 లు

ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ-2

మున్షీ ప్రేమచంద్ సుప్రసిద్ధులైన హిందీ రచయిత. గోదాన్, కర్మభూమి రంగభూమి వరదాన్, సేవాసదన్ మొదలయిన నవలలు రెండు వందల వరకు కథలు వ్రాశారు జాతీయ భావాలను సమర్థిస్తూ సమాజంలో కుళ్ళును, మనోమాలిన్యాన్నీ విశేషించి మూతన విలువ కోసం పర్యవేక్షణ సాగించిన రచయిత.

ఆయన రచనలలో ఒకటయిన రంగభూమి అనే నవలకిది తెనుగు అనువాదం.

వారణాసి పవిత్ర లోని పాండే పురాన్నీ, ఆ గ్రామానికి చెందిన అంతిమకులజుడు సూరదాసు అనే గుడ్డివాని గుడిసెలోనూ ప్రేమ్ చంద్ రంగభూమిగా తీసుకొన్నాడు.

దాని చుట్టూ గ్రామీణ ప్రజల అశలూ అభిమానాలు, మమతలు, ద్వేషాలు, వివరంగా చిత్రించేడు -

పాండేపురాన్ని అనుకొని సూరదాసుకు అయిదారెకరాల బంజరు వుంది. దానిని గ్రామస్థులు గ్రామ కంఠంగా ఉపయోగించుకొంటున్నారు ఈ పొలాన్ని కొనేసి అక్కడ సిగరెట్ ఫాక్టరీ కట్టాలని జాన్‌సేవక్ అనే దేశీయ క్రిస్టియన్ పెట్టుబడిదారు అలోచన ప్రయత్నమూను

గ్రామస్తులకు ఎంతో ఉపయోగపడుతున్న తన పెద్దల అస్థిని సూరదాసు అమ్మడానికి నిరాకరిస్తాడు. ఆ సమర్షణలో దేశీ - విదేశీ పెట్టుబడిదారీ శాపాల సంపర్కం. జమీందారీ-పెట్టుబడిదారీ శాపాల సంఘర్షణ, సామ్రాజ్యవాద-జాతీయ శాపాల, ప్రాచ్య - పాశ్చాత్య సంస్కృతి ప్రభావాల సంఘర్షణా వివిధ దశలలో అటు పోటులుగా నవి చేస్తాయి

సూరదాసు భూమిని జాన్‌సేవక్ ఎట్టకేలకు స్వాధీనం చేసుకోగలిగేడు.

అతని దృష్టి పాండేపురం మీద పడే వరకు.

ఒక్క వ్యక్తి భూమిని స్వాధీనం చేసుకోవడం వేరు, దానికి కలిగిన ప్రతిచిహ్నం స్వభావం వేరు. గ్రామాన్నే బానిసచేయాలంటే ప్రయత్నించడంలో వచ్చిన ప్రతిచిహ్నం స్వభావం వేరు.

ఈ రెండో దశ నాటికి గ్రామీణ ఆర్థిక పరిస్థితులు మారేయి పట్టణ, పారిశ్రామిక ప్రాబల్యం పెళ్లడ నైతిక జీవిత ప్రభావాలు సమాజాన్ని అప్పుడే కమ్ముకున్నాయి. విదేశీ ప్రభుత్వమూ, దేశీ స్వార్థపర వరలూ పరస్పరం కొట్టాటలతో దోపిడీ నడుపుతున్నారు.

అయినా ప్రతిచిహ్నకూడా మరో మెట్టు ఎక్కింది. దానికి రాజకీయ స్వభావం వచ్చింది దానిని సరిపెట్టడానికి రాజకీయాదర్శాలతో సేవాసమితి కూడా రూపొందింది.

పెట్టుబడిదారీ సమాజపు అవసరాలను భూస్వామ్య యుగ వ్యవస్థలతో కాలం అణచివుంచలేదు. పాండేపురం ఎత్తివేయబడింది. సూరదాసు భూమి లాగే అతని కుటీరం కూడా ఆ సమాజపు యంత్రపు కోరలకు చిక్కి గుండెయెరోయింది.

తన భూమి కోసం,